**తక్షణ విడుదల కోసం**
**మార్చి 24, 2020**
**సంప్రదించండి: మేఘిన్ డెలానీ** ప్రజా సంబంధాల అధికారి.mdelaney@nvhealthresponse.nv.gov

COVID 19 వైరస్ విస్తరణ అరికట్టడానికి ప్రజా సమూహాలను నిషేధిస్తూ గవర్నర్ సిసోలాక్ అత్యవసర ఆదేశంపై సంతకం చేశారు.

లాస్ వేగాస్ నెవాడా - COVID 19 సంక్షోభం సందర్బంగా ప్రజలు సమూహంగా తిరగకుండా నెవాడా గవర్నర్ స్టీవ్ సిసోలాక్ ఒక అత్యవసర ఆదేశంపై సంతకం చేశారు.
ఒకే ఇంట్లో ఉంటున్నా, ఒకే వ్యాపార సంస్థలో పని చేస్తున్నా, అత్యవసర సరుకుల వ్యాపారం చేస్తున్నా, అత్యవసర సేవలు అందిస్తున్నా ఎలాంటి సంస్థలో నైనా, ఇంట్లో కాని ఆరు బయట కాని పది లేదా అంతకన్నా ఎక్కువ మంది గుమికూడ రాదు. COVID 19 విస్తరణను నియంత్రించడంలో ఈ చర్య ఎంతో సహాయపడుతుంది.

"ఈ సంక్షోభ సమయంలో నెవాడా వాసుల ఆరోగ్యం,భద్రత అత్యంత ప్రాధాన్యం. నెవాడా వాసులంతా ఇళ్లలోనే ఉండాలి. ఇంట్లో ఉన్న దానికన్నా ఆరుబయట తిరగడం సమయాన్ని గడపటం కొరకే అయినా, ప్రజలు సమూహంగా గుమిగూడడం వల్ల వ్యాధి విస్తరించే అవకాశం ఎక్కువ" అన్నారు గవర్నర్ స్టీవ్ సిసోలాక్."దయచేసి సామాజిక దూరాన్ని కఠినంగా పాటించండి. పెద్ద సమూహంగా గుమికూడరాదు."

ఆటస్థలాలు,వినోదం కొరకు అమర్చిన సామాగ్రి,ఆటలకొరకై అమర్చిన సామాగ్రి ఉన్న స్థలాలు, బాస్కెట్బాల్, వాలీబాల్,బేస్బాల్ ఆడే స్థలాలు ప్రజల వాడుకపై పరిమితి విధించాలని స్థానీయ ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.
మార్చి 12వ తేదిన అత్యవసర పరిస్థితి ఘోషణ చేసిన తర్వాత గవర్నర్ స్టీవ్ సిసోలాక్ సంతకం చేసిన ఏడవ అత్యవసర ఉత్తర్వు.